

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం


Voice of the leader

మహిళా చైతన్యం కోసం, నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమాలు చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. ఆ చైతన్యమూర్తి స్ఫూర్తికి నివాళి.



వాతావరణం 31° | 31° 30° 32°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# వెన్నులో వణుకు

## హడావిడి జీవో అసలు రహస్యమిదే!


> "రహదారులపై ర్యాలీలు, సభలు నిషేధిస్తూ ప్రభుత్వం జీవో వేయటం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రబాబు కుప్పం పర్యటనకు ఒక్కరోజు ముందు ఈ తరహా ఉత్తర్వులు వెలువడటం ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనన్న భావన వ్యక్తమవుతోంది.

రాష్ట్రప్రభుత్వం రహదారులపై ర్యాలీలు, సభలు నిషేధిస్తూ జారీ చేసిన జీవో రాజకీయ పార్టీల హక్కులను హరించే విధంగా వుంది. ఈ జీవో అడ్డుపెట్టుకొని ఇతర పార్టీల కార్యకలాపాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకునే అవకాశం అధికార పార్టీకి దక్కుతుంది. అంటే రాష్ట్రంలో ఏ రోడ్డుపైనా ర్యాలీలు, సభలు జరగటానికి వీల్లేదన్నమాట. అప్పటికీ ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అధికార పార్టీ కార్యక్రమాలకు అనుమతులు వాటంతట అవే నడుచుకుంటూ వస్తాయి. టీడీపీతో పాటు ఇతర విపక్షాల పరిస్థితి ఏమిటి? అధికారపార్టీ దయ తలిస్తే అవి ప్రజల ముందుకు వెళ్లగలుగుతాయి. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇప్పటికే ప్రజలలోకి ఉధృతంగా వెళ్తున్నారు. జనం తండోప తండాలుగా తరలి వస్తున్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాస్పందన అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రధానంగా చంద్రబాబు సభలకు కొత్తగా ఓటుహక్కు వచ్చిన, యువకులు అధికంగా హాజరవుతున్నారు. యువతలో టీడీపీ పట్ల రోజు రోజుకు ఆదరణ అధికమవుతుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. దీనికి కొనసాగింపుగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పేరుతో ఈనెల 27వ తేదీన సుదీర్ఘ పాదయాత్ర తలపెట్టారు. దాదాపు 400 రోజులపాటు 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతంగా పూర్తిచేస్తే లోకేష్ ప్రజాక్షేత్రంలో బలీయమైన శక్తిగా రూపుదిద్దుకుంటారు అనటంలో సందేహం లేదు. పేరుకు యువగళం అయినా లోకేష్ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలను కలుసుకునే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నారు. పాదయాత్ర విజయవంతమైతే, అది ఎన్నికలలో ఏవిధంగా ప్రభావం చూపుతాయో అధికారపార్టీకి బాగా తెలుసు. ప్రభుత్వ తాజా నిర్ణయం వెనుక అసలు 'టార్గెట్' లోకేష్ అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవైపు చంద్రబాబు, మరోవైపు లోకేష్ నిర్విరామంగా ప్రజల మధ్యనే ఉండే విధంగా ప్రణాళిక రూపొందించు కోవడంతో అధికార పార్టీ ఈ అధికారానికి పదునుపెట్టి అనుమతుల అస్త్రాన్ని బయటకు తీసింది.

LISTEN WATCH

అభిప్రాయం

తటస్థులు ఎక్కువమంది టీడీపీ వైపు ఆకర్షితులు అవుతున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 92% | 4% | 4% |

రేపటి ప్రశ్న : ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జీవో చంద్రబాబు సభలను అడ్డుకోవడానికేనా?

కొత్త హంగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని అలరించబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికీ చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక హంగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలు, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

చైతన్య దీపిక



## అదనపు ఆంక్షలు అక్కరలేదు: సుప్రీం

వాక్ స్వాతంత్ర్యంపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం పార్లమెంటు సభ్యులు (ఎంపీలు) మంత్రులు, శాసనసభ సభ్యులు (ఎమ్మెల్యేలు) ఇతర పౌరులతో సమానంగా వాక్ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నారని సుప్రీంకోర్టు మంగళవారం తెలిపింది. అలాంటి ప్రజా కార్యకర్తల ప్రాథమిక హక్కుపై అదనపు ఆంక్షలు విధించలేమని అత్యున్నత న్యాయస్థానం తన తీర్పులో పేర్కొన్నది. న్యాయమూర్తులు ఎస్ అబ్దుల్ నజీర్, ఎఎస్ బోపన్న, బిఆర్ గవాయ్, వి రామసుబ్రమణియన్, బివి నాగరత్నలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ప్రజా కార్యకర్తల వాక్ స్వాతంత్ర్యంపై ఆంక్షలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) ప్రకారం వర్తించిన దానికంటే మించి ఉండరాదని పేర్కొంది. 4:1 మెజారిటీతో, జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది.

రాయలసీమ పేజీ 6



పేజీ 7



పేజీ 9



పేజీ 14



ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

గుంటూరు ఘటనలో ప్రభుత్వ కుట్ర దాగుంది. ఆ సభలో ముగ్గురు చనిపోవడం వెనుక వైసిపి స్లీపర్ సెల్స్ పాత్ర ఉందని అనుమానం. ఇది దేనికి సంకేతం?

– శత్రుచర్ల విజయ రామరాజు, ఎమ్మెల్సీ



ఖండించండి

అన్యాయం

## వైసిపి అరాచకపాలన: కసిపల్లి

రాష్ట్రంలో వైసిపి రౌడీలు రాజ్యం ఎలుతున్నారని, ప్రభుత్వం పని చేస్తున్నట్లు లేదని, మహాసేన రాజేశ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు అన్నారు. రాజమండ్రిలో ఓ పార్టీ నాయకుడి జన్మదిన వేడుకలకు హాజరైన మహాసేన రాజేష్ తిరిగి వస్తుండగా కొంతమంది వైసీపీ అల్లరిమూకలు రాజేష్ వాహనం పై రాళ్లు, గుడ్లుతో దాడి చేశారన్నారు.

దారుణం

## వైసిపి పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదు

నక్కపల్లి మండలం రాజయ్యపేట మత్స్యకారలో మంగళవారం ఉదయం టిడిపి శ్రేణులు ఇదేం ఖర్మ రాష్ట్రానికి నిర్వహించారు. ఈ మేరకు టిడిపి ముద్రించిన స్టిక్కర్లను ఆవిష్కరించారు. వైసిపి పాలనలో నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని సామాన్యులు బతికే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. మరల ప్రజలంతా టిడిపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని చెప్పారు.

మర్యాద

## నాగార్జునను కలిసిన టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షులు, చీపురుపల్లి ఇన్చార్జి కిమిడి నాగార్జునను నెల్లిమర్ల నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయనగరం జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు సువ్వాడ రవి శేఖర్, పార్లమెంట్ కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నెల్లిమర్ల టౌన్ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ అవనాపు సత్యన్నారాయణ నాగార్జునను చీపురుపల్లిలో కలిశారు.



# వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

– జగన్‌కు సీఎంగా కొనసాగే హక్కు లేదు

– టిడిపి మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు

రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు అన్నారు. డీకొల్లం పంచాయతీ రెడ్డికపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ముందు 2.34 లక్షల ప్రభుత్వోద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పిన జగన్ ఇంత వరకు ఒక్కఉద్యోగం కూడా కల్పించలేదని విమర్శించారు. జగన్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. సీపీఎస్ రద్దు చేయకుండా ఉపాధ్యాయులు, ఉద్యోగులను మోసం చేయడం తగదన్నారు. విశాఖలో రాజధాని కావాలంటున్న మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ శ్రీకాకుళంలో రాజధానిని పెట్టించవచ్చుకదా అని ప్రశ్నించారు. శ్రీకాకుళం–ఆమదాలవలస రోడ్డు నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం రూ.47కోట్లు మంజూరు చేసినా ఇంతవరకూ పనులు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయ దుందుభి మోగించడం ఖాయమని ఆయన అన్నారు. విజయనగరం పార్లమెంటరీ టీడీపీ కార్యదర్శి పాణిరాజు, మాజీ ఎంపీటీసీ కె.ఆదియ్య, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టిడిపి గెలుపు కోసం కష్టపడాలి

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పిలుపునిచ్చారు. తన నివాసం కుమ్మరిపుట్టులో పాడేరు, చింతపల్లి మండలాల క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కమిటీలు, సేవామిత్ర సభ్యులు, పార్టీ శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా లను ప్రతీ ఒక్కరూ వెరిఫికేషన్ చేయించు కోవాలన్నారు. అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయించా లన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొనాలని కోరారు.

తెలుసుకోండి

### కష్టపడితే గుర్తింపు ఉంటుంది

పార్టీ బలోపేతానికి అభిమానులు కృషి చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని తెలిపారు.



LISTEN

'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం సీతంపేట మండలం గొయిది గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన నిలబడటమే నా అభిమతం: కృష్ణ

ప్రజల పక్షాన నిలబడడమే తన అభిమతమని ప్రముఖ ఎన్ఆర్ఐ, తానా సభ్యులు, తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకులు గొంప కృష్ణ స్పష్టం చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం అడ్డుపాలెం గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్ కోట నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేయడమే తన లక్ష్యమని తెలిపారు. తను అమెరికాలో ఉన్నా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవాడినని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇకనుండి తాను నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని ఆయనన్నారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకలాపాలను భవిష్యత్తులో నిర్వహించేందుకు అందుబాటులో ఉండేలా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించానన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ పిచ్చి పరాకాష్టకు చేరింది. టీడిపి సభల్లో జరిగిన ఘటనలు చూస్తుంటే ప్రభుత్వం చేయిస్తుందనే అనుమానం. సజ్జల డైరెక్షన్‌లోనే పోలీసులు పనిచేస్తున్నారు.

-నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం ఎమ్మెల్యే



సంక్షిప్తం

ఆవేదన

## వైసిపి ప్రభుత్వంలో మహిళలకు భద్రత లేదు: షరీఫ్

నరసాపురం పట్టణం 14వ వార్డు 44వ బూత్‌లో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. టీడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్, నరసాపురం టీడిపి ఇంచార్జ్ పోత్తూరు రామరాజు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి స్థానిక సమస్యలపై వివరించారు. ప్రభుత్వంలో నిత్యావసరాల ధరలు పెరుగుదల, మహిళలకు భద్రత లేదని, ఇల్లు కట్టుకోవాలని కలగానే మిగిలిపోతుందని. ఏటు చూసినా రేట్లు విపరీతంగా పెంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

దుర్మార్గం

## ప్రతిపక్ష నేత సభలకు భద్రత ఏది: గన్ని కృష్ణ

జగన్మోహన్‌రెడ్డి సభలకు వేలాది మంది పోలీసులతో భద్రత కల్పిస్తున్న ప్రభుత్వం ప్రతిపక్ష నేత సభలకు మాత్రం అటువంటి ఏర్పాట్లు చేయడం లేదని టీడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆరోపించారు.అలాగే ప్రజాస్వామ్య వ్యతిరేక జీవోలను విడుదల చేయడం ఎంతో దుర్మార్గమని ఆయన విమర్శించారు. చంద్రబాబు సభలకు ప్రజలు లక్షలాది తరలి రావడంతో భయపడి ఇటువంటి జీవోలిస్తున్నరని ఆయన అన్నారు.

ఆటవిడుపు

## క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి అన్నారు. గొర్రెల లక్ష్మి నారాయణ పౌండేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లి గూడెంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. పాతూరి మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలించే విధంగా క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

# ప్రమాదాలు సాకు చూపి సభలు, ర్యాలీలు నిషేధించడం తగదు

-ప్రజాస్వామ్యాన్ని హరించడమే
-ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

భద్రత పేరుతో ప్రమాదాలు జరుగుతున్నాయన్న నెపంతో రాష్ట్రంలో 30 పోలీసు యాక్టు పెట్టి బహిరంగ సభలు, ర్యాలీలపై నిషేధించడం ప్రజాస్వామ్యాన్ని పాతరేయడమేనని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప ఆరోపించారు. రాజమండ్రిలో సీఎం జగన్ పర్యటనలో గాయపడిన వృద్ధురాలిని మంగళవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఎలుక దూరిందని ఇంటిని తగల బెట్టినట్టు ప్రమాదాలు సాకు చూపించి సభలపై ఆంక్షలు పెట్టడం ప్రభుత్వ పన్నాగమని తెలిపారు.



LISTEN

తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇన్‌చార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ వద్ద అన్నదానం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి చిన్నతాడేపల్లి గ్రామ పాస్టర్ పరిమి శేషగిరి. ఉషా కుటుంబ సభ్యులు సహకారం అందించారు.

## టిడిపి సభల వద్ద సంఘటనల వెనుక వైసిపి కుట్ర: బండారు

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో తెలుగుదేశం సభల వద్ద జరుగుతున్న దుర్ఘటనల అంశంలో వైసిపి, ప్రశాంత్ కిషోర్ టీమ్‌ల కుట్ర కోణం దాగి ఉండవచ్చనే అనుమానం ప్రజల్లో వ్యక్తం అవుతోందని రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు విమర్శించారు. సందిపూడిలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సంఘటన వెనుకున్న దుష్ట పన్నాగాలను దృష్టిలో పెట్టుకుని టిడిపి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. జగన్ గెలిచిన తరువాత నాలుగు జనవరి 1లు వెళ్లాయని ఇప్పటికీ ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల కాలేదని ఆయన అన్నారు.

హామీ మరచి

### నిరుద్యోగులకు జగన్ వెన్నుపోటు

నిరుద్యోగులకు జగన్ పొడిచిన వెన్నుపోటుకు వచ్చే ఎన్నికల్లో తప్పక మూల్యం చెల్లిస్తాడని బండారు సత్యానందరావు విమర్శించారు.రబీ మొదలైనా రైతులకు యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపిదే విజయం అన్నారు.

అసంతృప్తి

## సైకో పోవాలంటే సైకిల్ రావాలి: సాగి బాబ్జి

తాళ్లరేవు మండల పరిధిలో పిల్లంక గ్రామ శివారు కొత్త కొంపలు ఎస్సీ కాలనీలో టిడిపి సీనియర్ నాయకులు సాగి బాబ్జి రాజు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముమ్మిడివరం పదవ క్లస్టర్ ఇన్‌చార్జ్ మోపూరి వెంకటేశ్వరరావు నేతృత్వంలో జరిగింది. సైకో పోవాలంటే సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ఉన్న లోపాలను ప్రజలకు వివరించి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను నమోదు చేశారు. రెండవ రోజు పిల్లంక గ్రామంలో 58 కుటుంబాల సమస్యలను తెలుసుకున్నామన్నారు.



LISTEN

తాళ్లరేవు మండలం పిల్లంక గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో సాగి బాబ్జి, బోయిడి వేణు గోపాల్, గంజా గోవింద్ తదితరులు

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

గుంటూరు తొక్కిసలాట ఘటనకు ప్రభుత్వమే కారణం. ఈ ఘటనపై న్యాయ విచారణ జరగాలి. సరైన పోలీస్ బందోబస్తు లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగింది.

- బొండా ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే



## సంక్షిప్తం

విన్నపం

### గుంటూరు జిల్లా కలెక్టర్‌కు నారా లోకేశ్ లేఖ

పెదవడ్లపూడి గ్రామం రామ కృష్ణయ్య నగర్‌లో స్థానికులు ఎదుర్కొంటున్న పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలంటూ టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ గుంటూరు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ ప్రాంతంలో పారిశుధ్యం లోపిం చిందని, ఓపెన్ డ్రైనేజీ నిర్వహణ లోపం కారణంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. డ్రైనేజీ నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ప్రసాదం

### 208వ రోజూ నిరాటంకంగా అన్న క్యాంటీన్

టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ నిరాటంకంగా సాగుతోంది. మంగళవారం నాటికి 208వ రోజుకు చేరుకుంది. నందికొట్కూరుకు చెందిన పఠాన్ రుప్సా ఖాన్ జన్మదినం సందర్భంగా పఠాన్ మహమ్మద్ ఖాన్ మంగళవారం ఈ అన్నదానం చేశారు. స్థానికులతో పాటు పేదలు, అభాగ్యులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

పోరాటం

### తిరువూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరువూరులోని గంపలగూడెం మండలం తునికిపాడు గ్రామంలో టీడిపి నేతలు పర్యటించారు. టీడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్, మండల అధ్యక్షుడు రగళ్ల వీరారెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్ధాంతరంగా పెన్షన్లు నిలిపివేశారని, మంచినీరు రాక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు నాయకులకు వివరించారు.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి ఫూలే

నివాళి

కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిభా ఫూలే అర్ధాంగిగా సావిత్రిభాయి ఫూలే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పలువురు టీడిపి నాయకులు కొనియాడారు. చిలకలూరిపేట పట్టణంలోని టీడిపి కార్యాలయంలో మంగళవారం సావిత్రిభాయి ఫూలే 192వ జయంతి ఘనంగా జరిగింది. టీడిపి పట్టణ బీసీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు పుల్లారావు, మోదుకూరి వెంకట శివరాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగ్గా, తొలుత సావిత్రిభాయి ఫూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, మహిళా నాయకురాలు జిట్రా శ్రీదేవి పూలమాలలు వేశారు. నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ ఆమె పాఠశాలలు ప్రారంభించా రన్నారు. ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళల్లో ఎందరికో స్ఫూర్తిని కలిగించాయని పేర్కొ న్నారు. కుల ఆధారిత వివక్షను నిర్మూలించడానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.

అంజలి

### మహిళలకు స్ఫూర్తిదాయకం

అనంతరం పలువురు టీడిపి నాయకులు సావిత్రిభాయి ఫూలే చిత్రపటం వద్ద నివాళు లర్పించి దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని నేటి మహిళలు ముందుకు సాగాలన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా మైలవరంలోని జి.కొండూరు మండలం, చెరువు మాధవరంలో పర్యటిస్తూ స్థానికులకు కరపత్రాలు ఇస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




LISTEN

చిలకలూరిపేట పట్టణంలోని టీడిపి కార్యాలయంలో మంగళవారం సావిత్రిభాయి ఫూలే 192వ జయంతి జరిగింది. ఆమె చిత్రపటానికి పలువురు టీడిపి నాయకులు నివాళులర్పించారు.

ప్రసాదం

### 156 రోజులుగా నిరాటంకంగా 'అన్న' ప్రసాదం

టీడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో నడుస్తున్న అన్న క్యాంటీన్‌కు విశేష స్పందన లభిస్తోంది. 156 రోజులుగా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, దివ్యాంగులు విచ్చేసి ఇక్కడ భోజనం చేస్తున్నారు. మంగళవారం 630 మంది భోజనం చేశారు. రాటకొండ మాధురి పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లిదండ్రులైన రాటకొండ విజయేశ్వరరావు, పుష్పలత, కొనకంచి గ్రామస్తులు చిరంజీవి తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులైన కనగాల రమేష్, శ్రీదేవి, చంద్రగిరి నియోజకవర్గ పులివర్తి వారి పల్లె గ్రామస్తులు పులివర్తి సరోజమ్మ, మణిరత్నం చౌదరి పేరిట ఆయన కుమారుడు జ్ఞానానంద ప్రకాష్ వితరణతో అన్నం అందించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీరాం చినబాబు, రాటకొండ విజయేశ్వర రావు, రావూరి కిషోర్, రావూరి శ్రీను, కనగాల రమేశ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు మేక వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కోడె శేషగిరిరావు, మద్దినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

సభలు, సమావేశాలు పెట్టొదని ప్రభుత్వం జారీ చేసింది. అది అందరికీ వర్తిస్తుంది కదా. మరి రాజమండ్రి సభకు సీఎం జగన్ రోడ్‌షో ఎలా నిర్వహిస్తారు.

– డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే, కొండపి



ఉల్లాసంగా

ఆనందం

## ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

నూతన సంవత్సరం సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తెలుగు యువత నాయకులు పి. లోకేష్, కె. పవన్ లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, భగవంతుడు ఆనందం, విజయం, ఆరోగ్యం ఇవ్వాలని కోరారు.

పిలుపు

## వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పండి

ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలంలోనీ గుండంచర్ల, కలనుతల, సుంకేసుల ఎస్సి కాలనిలో టీడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నంతరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే బ్రోచర్‌లు ప్రజలకు పంపిణీ చేశారు.

మర్యాద

## అబ్దుల్ అజీజ్‌ను కలిసిన రచయిత మురళీమోహన్

టీడిపి భట్రాజు సాధికార సమితి నెల్లూరు పార్లమెంట్ కన్వీనర్‌గా నియమితులైన రచయిత కె. మురళీమోహన్ రాజు మంగళవారం నెల్లూరు హరనాథపురంలోని పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జి అబ్దుల్ అజీజ్‌ను మర్యాద పూర్వకంగా నివాసంలో కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



LISTEN

గిద్దలూరు నియోజకవర్గంలో జరిగిన 'ఇదే ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు

# చిన్న, చిన్న కారణాలతో పింఛన్ల తొలగింపు దారుణం: దివ్యాంగులు

దారుణం

జనవరి నెల సామాజిక భద్రత పింఛన్ల రద్దు ప్రక్రియకు సంబంధించి లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయడం, నిలిపివేతను నిరసిస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి కలెక్టరేట్‌ను ముట్టడించింది. స్థానిక పాత రిమ్స్ నుంచి హెచ్‌సీఎం కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం మీదుగా ర్యాలీగా వచ్చారు. రెండో పట్టణ సీఐ రాఘవరావు, సిబ్బంది కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి బారికేడ్లను అడ్డుగా ఉంచారు. విభిన్న ప్రతిభావంతులు తమ ద్విచక్ర వాహనాలతో బారికేడ్లను నెట్టుకుని లోపలికి వెళ్లేందుకు యత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఇరు పక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

ఏం చేయాలి

### పింఛను తొలగిస్తే ఎలా బతికేది

ఒంగోలు రైల్వేస్టేషన్ రోడ్డుకు చెందిన దాసరి రాజాకు రెండు దశాబ్దాలుగా పింఛను వస్తోంది. పుట్టుక తోనే వైకల్యం ఉంది. తండ్రి పేరు మీద రెండు విద్యుత్తు మీటర్లు ఉండటంతో నోటీసులు జారీ చేశారు. పింఛను తొలగిస్తే ఎలా బతకాలని వాపోయారు.

'పింఛను కోసం పోరాడుతుంటే అడ్డుకోవడం ఏమిటి' అంటూ ప్రశ్నించారు. డీఆర్వో ఓబులేసు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదిమంది విభిన్న ప్రతిభావంతులను కలెక్టర్ దినేష్‌కుమార్ వద్దకు తీసుకెళ్లి మాట్లాడించారు. 'వెయ్యి చదరపు అడుగులు ఇల్లు ఉన్నా..300 యూనిట్ల విద్యుత్తు వినియోగం జరిగినా పింఛను ఆపుతున్నారు...ఇలా అయితే మేము పింఛను కోల్పోతాం' అంటూ కలెక్టర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆనాల సురేష్, నాయకులు సాయి జనార్దన్, షేక్ సలాం, జొన్నా బాలాజీ, పాల అంకయ్య, యశోదారెడ్డి, ఎంఎస్పీ నాయకులు తోరటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



LISTEN

ఒంగోలులోని తన కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీడిపి ఒంగోలు ఇన్‌చార్జి దామచర్ల జనార్ధన్, ఇతర టీడిపి నాయకులు, కార్యకర్తలు

## ఎమ్మెల్యే గొట్టిపాటిని కలిసిన 108 సిబ్బంది

అద్దంకి మండలంలోని నాలుగు మండలాలలో 108 లో పనిచేసే సిబ్బంది మంగళవారం అద్దంకి పర్యటనలో ఉన్న తెలుగుదేశం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను కలిసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. తమకు ఉద్యోగ భద్రత, వేతన సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే విధులు నుంచి తొలగించిన వారికి పోస్టింగులు వచ్చే విధంగా తమ సమస్యలపై పోరాడాలని వారు ఎమ్మెల్యే రవికుమార్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ 108 సిబ్బంది సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించటం తో పాటు పోరాడతానని రవికుమార్ వారికి హామీ ఇచ్చారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రానికి వెంటు రూ.వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఆ డబ్బంతా సీఎం జగన్ తన సొంత ఖాతాలో వేసుకుని రాష్ట్రంలో అభివృద్ధిని అటకెక్కించారు.
- మీడియా అమీర్‌బాబు, టీడీపీ కడప ఇన్‌ఛార్జ్



## సంక్షిప్తం

అనంతపురం

### సావిత్రిబాయి పూలేకు టీడీపీ నేతల ఘన నివాళి

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నేటి ఉపాధ్యాయులకు మార్గదర్శకురాలన్నారు.

పెనుకొండ

### అనారోగ్యంతో ఉన్న టీడీపీ నాయకుడికి పరామర్శ

పెనుకొండ నియోజకవర్గంలోని రొద్దం మండలం, గోనిమేకలపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డిని మంగళవారం పలువురు టీడీపీ నేతలు పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇంటికి వెళ్లి టీడీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ బీకే పార్థసారథి, టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు చిన్నప్పయ్య, చిన్నపరెడ్డి, ఇమామ్, బాబు, బీకే బాబు తదితరులు పరామర్శించారు.

అనంతపురం

### అనంత రూరల్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..లో భాగంగా అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం టీడీపీ నాయకులు పర్యటించారు. టీడీపీ మండల కన్వీనర్ జింక సూర్య నారాయణ, కో-ఆర్డినేటర్ సుధాకర్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మురళి, ఉప్పరపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసిములు తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను తెలియజేశారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనంతపురంలోని 11వ డివిజన్‌లో పర్యటిస్తూ సమస్యలపై టీడీపీ నాయకులు, కార్యకర్తలతో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర చౌదరి

ఎమ్మిగనూరు

### టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల సాయం

ఎమ్మిగనూరులో గత నవంబరులో జరిగిన టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన, బహిరంగ సభలో పాల్గొని గుండెపోటుకు గురై మృతిచెందిన బొజ్జ చిన్న వీరన్న కుటుంబానికి రూ.5 లక్షల సాయం అందింది. చంద్రబాబు తరపున టీడీపీ ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జ్ బీవీ జయనాగేశ్వరరెడ్డి మంగళవారం ఆ కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తారనడానికి ఇదొక ఉదాహరణ అన్నారు. కార్యకర్తలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు.

# భావితరాల వృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు సీఎం కావాలి

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' లో టీడీపీ కళ్యాణదుర్గం ఇన్‌ఛార్జి ఉమామహేశ్వర నాయుడు

భావితరాలు అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా సీఎంగా చంద్రబాబును గెలిపించాలని టీడీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వర నాయుడు అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం అపిలేపల్లి గ్రామంలో మంగళవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం నిర్వహించారు. ఉమామహేశ్వర నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి, ఇప్పటి ప్రభుత్వానికి తేడాలను వివరించారు. అనంతరం రచ్చకట్ట వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో ఉమా మాట్లాడుతూ చంద్రబాబు నిర్వహించే సభలకు ప్రజలందరూ ఉప్పెనలా వస్తున్నారన్నారు. ఈ ప్రజాదరణతో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా, టీడీపీ అఖండ విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలవడం ఖాయమన్నారు. ఏ గ్రామంలో చూసినా వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి విమర్శలు చేస్తున్నారన్నారు.

గెలుపు మనదే

### చంద్రబాబు విజయం ఖాయం

ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా 2024లో సీఎంగా చంద్రబాబు విజయ కేతనం ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



LISTEN

టీడీపీ నేత పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు జనం బారులు.

చైతన్యరథం



విధులకు వచ్చిన నిమిషాలు ఆలస్యమైతే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతం కోత పెట్టాలని ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి గారూ! మరి రోజులు ఆలస్యమైనా కూడా జీతాలు ఇవ్వలేని మీకు ఏం కోత వేయాలో సెలవివ్వండి. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

https://www.telugudesam.org/



LISTEN

పామర్రు పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ధూళిపాళ్ల నరేంద్ర, అఫ్సర్‌ఖాన్, అబ్దుల్ మజీద్ ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.

ఇంటింటా ప్రచారం

# సైకో పాలన పోయి, సైకిల్ పాలన రావాలి

రాష్ట్రవ్యాప్తంగా 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' విశేష స్పందన
చంద్రబాబు సీఎం చేద్దాం: కోరాడ రాజబాబు

జీవీఎంసీ చంద్రంపాలెంలో ఇదేం ఖర్మ భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, వార్డు అధ్యక్షులు పిల్లా నరసింహారావు, కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి పిల్ల వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రజల నుంచి సమస్యలను సేకరించి వాటిని రాయడం వాటి పరిష్కార మార్గాలపై రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని ప్రజల సమస్యలపై సరైన అవగాహన కల్పించి రాయున్నది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని మన సమస్యలను మనమే తీర్చుకుందామని తెలియజేస్తూ సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందన్నారు. అది మీ అందరి చేతిలో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్రాన్ని సుభిక్షంగా మారుద్దామన్నారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు వార్డ్ జనరల్ సెక్రటరీ కామారు అచ్యుతరావు పార్లమెంటరీ కార్యదర్శి బాగోతి సూర్యప్రకాశ్ వార్డు ఉపాధ్యక్షులు పోతిన పోంపాత్రుడు వార్డు బీసీ సెల్ అధ్యక్షులు పోతిన బుజ్జి సీనియర్ నాయకులు పిల్ల రాము వార్డు మహిళా అధ్యక్షురాలు లోడగల భవాని విశాఖ పార్లమెంట్ సెక్రటరీ బోడిపల్లి నారాయణరావు జీవీఎంసీ ఐదో వార్డ్ ప్రెసిడెంట్ బాగోతి వెంకట సత్యనారాయణ (బహన్) 8వ వార్డు జనరల్ సెక్రటరీ బొడ్డపాటి కోరబాబు నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పిల్ల రాంబాబు చంద్రంపాలెం నాయకులు పిల్లా కృష్ణ రెడ్డి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

డిమాండ్

## అబద్ధాలు జగన్‌కు అలవాటైంది: నక్కా ఆనందబాబు

అబద్ధాలు చెప్పడం, మోసాలుచేయడం ప్రజల్ని నమ్మించడానికి ఎదుటివారిపై నిందలేయడం, తానుచేస్తే ఒప్పు ఎదుటివారు చేస్తే తప్పు అన్నట్లుగా తనకు నచ్చినట్లుగా చెప్పాలు. ప్రభుత్వసంబంధాన్ని మార్చుకోవడం జగన్‌కి అలవాటుగా మారిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు స్పష్టం చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యేనాటికి సామాజిక పింఛన్ రూ.2వేలు ఉంది. ఒకేసారి పింఛన్ రూ.3వేలకు పెంచుతానని చెప్పి, మాటతప్పి ఏటా రూ.250 పెంచుతానంటూ, ప్రమాణ స్వీకారం నాడే పచ్చిమోసానికి ఆవిష్కరించుకున్నారని అన్నారు. రూ.200లు ఉన్న పింఛన్‌ని రూ.2వేలు చేసింది చంద్రబాబేనని సభలో చెప్పుకుంటున్నారు.

అధిక ధరలు

## పేద ప్రజల నెత్తిన అధిక ధరల మోత

పెద్దవడుగూరు మండలం బల్లంగొర్ల పంచాయతీ రామాపురం గ్రామం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రచ్చబండలో మాజీ మంత్రి ఎస్. అవినాష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి పేద ప్రజలకు మధ్య చిచ్చులు పెట్టి ధరలు మోత. విచ్చేసిన రహితంగా ప్రజలను పట్టించుకుందని, రావచ్చు ప్రజాపాలనను స్వాగతించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



పర్యటన

## మార్కాపురంలో 'ఇదేం ఖర్మ'

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త కందుల రాంరెడ్డి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి మొక్కల గర్గ మల్లికార్జున జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ పోలాని ఇంటింటికి తిరుగుతూ పాంప్లెట్ పంపిణీ చేశారు.

# లోకేశ్ పాదయాత్ర, ఈ ప్రభుత్వానికి అంతిమ యాత్ర

ఈనెల 27 నుంచి లోకేశ్ నిర్వహించే పాదయాత్ర ఈ ప్రభుత్వానికి అంతిమయాత్ర అవుతుందని టీడీపీ నాయకులు అన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా చంద్రబాబు సభలు, లోకేశ్ పాదయాత్ర జరిగి ప్రతిష్ట రేడని హెచ్చరించారు. గుంటూరులో ఓ పుణ్యంద సంస్థ నిర్వహించిన సభలో నారా చంద్రబాబునాయుడు పాల్గొని వెళ్లిన అనంతరం జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు చనిపోయారని, దీనిలో అధికార పార్టీ కుట్ర కోణం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీపై మాటల దాడికి దిగడం చూస్తుంటే మొత్తం పథకం ప్రకారం జరుగుతున్నట్లు ఉందని తెలిపారు.



LISTEN

మాదర్ల సంఘటనలో నిందితులుగా ఉన్న టీడీపీ నాయకులను పరామర్శించిన టీడీపీ నాయకులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1809



ఫ్రెంచ్ విద్యావేత్త, అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయీ బ్రెయిలీ జయంతి.

40 వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

బుధవారం, 4 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1989 ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో చైర్మన్ హోదాలో నేషనల్ ఫ్రంట్ మ్యానిఫెస్టోలో విడుదల చేస్తున్న ఎన్ టి రామారావు.

## ఉద్యోగుల ఆరోగ్యం గాలికొదిలేశారు

ప్రజల సంక్షేమం పట్ల అమిత శ్రద్ధ తీసుకుంటున్నామని, వారి కోసం కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చెబుతోంది. ఉద్యోగుల ఆరోగ్యం విషయంలో మాత్రం శ్రద్ధ చూపించడం లేదు. ఎప్పుడు ఎటువంటి ఆరోగ్య సమస్య వస్తుందో, ఆ సమయంలో హెల్త్ కార్డు చెల్లుతుందో లేదోనన్న ఆందోళన వారిలో వ్యక్తం అవుతోంది. సర్కార్ ఉద్యోగుల ఆరోగ్యం గాలికి వదిలేసిందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇది విమర్శ కాదు వాస్తవం కూడా అలానే ఉండడం విచారకరం. ఉద్యోగుల హెల్త్ స్కీం ప్రారంభ సమయంలో ఇబ్బందులు కొన్ని తలెత్తినా అత్యవసర సేవలకు మినహా వాటికి సమస్యలకు కార్డులు ఉపయోగించుకునేవారు. నెట్ వర్క్ ఆసుపత్రులు కూడా కార్డ్ ఆధారంగా ఉద్యోగులకు వైద్య సేవలు అందించేవి. కొన్ని మాత్రమే సొంత డబ్బు ఖర్చు పెట్టుకుని చేయించుకునేవారు. ఆ మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్ మెంట్ చేసేది. 2019 వరకు ఇదే విధంగా సాఫీగా జరిగిపోయింది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రభుత్వం ఇచ్చే కార్డుతో ఉపయోగం లేక అత్యవసర సమయాల్లో డబ్బులు ఖర్చు పెట్టుకోలేక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ హెల్త్ కార్డు కోసం ప్రతి నెల ఉద్యోగుల జీతాల నుంచి ప్రభుత్వం డబ్బులు కట్ చేస్తుంది.ఈ స్కీమ్ కోసం ఉద్యోగులు ఏటా రూ.190 కోట్లు చెల్లిస్తారు. ఈ స్కీం కింద చేసిన చికిత్సలకు ఆస్పత్రులకు డబ్బులు సక్రమంగా రావటం లేదు దీనితో ఆసుపత్రులు చికిత్సకు నిరాకరిస్తున్నాయి. ఉద్యోగులు గగ్గోలు పెడుతున్నా సర్కార్ మాత్రం స్పందించక పోవటం విచారకరం.

## మరో సమస్యతో ఉక్కిరి బిక్కిరి

ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు ఉద్యోగుల్లో గుబులు రేగుతోంది. ఫేషియల్ అటెండెన్స్ ప్రక్రియ ప్రారంభించడంతో వారిలో ఆందోళన మొదలైంది. దాని ఆధారంగానే జీతాలు చెల్లింపు ఉంటాయని ఈ విధానానికి వ్యతిరేకం కాకపోయినా ఇందులో సాంకేతిక లోపాలు ఉంటే నష్టపోతామని భయపడుతున్నారు. ఈ వ్యవహారం ఉద్యోగులపై ప్రభావం చూపించే అవకాశం ఉంది. డివైస్ సరిగా లేకపోతే సాంకేతిక ఇబ్బందులు ఏర్పడుతాయన్నది ఉద్యోగుల భావనగా ఉంది. డివైస్ సిగ్నల్ సరిగా రాకపోతే విధులకు నిర్ణీత సమయంలో హాజరైనప్పటికీ ఆ విషయాన్ని నిరూపించడం కష్టమని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులందరిలోనూ ఇదే అభద్రత భావన నెలకొని ఉంది.


## ప్రత్యర్థులపై చంద్రబాబు ముప్పేట వ్యూహం



దృష్టికోణం

శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పార్టీ కార్యక్రమాల వేగం పెంచారు. త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ప్రజలతో మమేకం, ప్రత్యర్థులతో పోరాటం, పార్టీ పటిష్టతలపై ఏకకాలంలో దృష్టి సారించారు. నవయువకునిగా నిర్విరామంగా పనిచేస్తున్న చంద్రబాబు వేగాన్ని అందుకోలేక పార్టీ శ్రేణులు ప్రయాసపడుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులపై మునుపెన్నడూ లేని రీతిలో తీవ్ర స్థాయిలో చేస్తున్న విమర్శలు పదునెక్కాయి. హెచ్చరికలు ఘాటెక్కాయి. నిర్విరామంగా కార్యక్రమాలు రూపొందించుకొని, ప్రజలతో మమేకం అవుతున్నారు. దానికి కొనసాగింపుగా ఎక్కడికక్కడ పార్టీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి చోటా పదునైన విమర్శలతో అధికార పార్టీపై విరుచుకు పడుతున్నారు. తీవ్రస్థాయిలో చేస్తున్న హెచ్చరికలు రాజకీయ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఏడు పదుల పైబడి వయసున్న చంద్రబాబు నవయువకునిలా పార్టీ శ్రేణులను పరుగులు పెట్టిస్తున్నారు. చంద్రబాబు వేగాన్ని అందుకునేందుకు పార్టీ శ్రేణులు నానా ప్రయాస పడుతున్నప్పటికీ, ఆయన వైఖరిలో వచ్చిన మార్పు వారిని ఆనంద డోలికల్లో తేలియాడేలా చేస్తోంది. చంద్రబాబులో సరిగ్గా ఈ విధమైన మార్పునే పార్టీ శ్రేణులు కోరుకుంటున్నాయి. కర్నూలు, గోదావరి, గుంటూరు, విజయనగరం, నెల్లూరు జిల్లాలో వరుసగా పర్యటించిన చంద్రబాబు విరామం లేకుండా ప్రతిచోటా పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు, వివిధ కులాలు, చేతివృత్తుల వారి సదస్సులు నిర్వహించారు. రానున్న ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కాపుసమస్యలు, పార్టీ ఇంచార్జిలతో ముఖాముఖి నిర్వహించి అసమ్మతులను రూపుమాపే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలు ఏ క్షణంలో జరిగినా అందుకు సంసిద్ధంగా వుండేలా శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.



WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ ప్రచార దాహానికి 70 ఏళ్ల వృద్ధురాలు కాళ్లు కోల్పోయింది. జగన్ సభకు రాకపోతే పింఛను రాదని వాలంటీర్ల ద్వారా బెదిరించారు. దీనికి జగన్ బాధ్యత వహిస్తారా? మీ ప్రచార పిచ్చికి ప్రజల ప్రాణాలు తీస్తారా? - జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### చంద్రబాబు అంటే జగన్‌కు భయం పట్టుకుంది: నిమ్మల

సభలు, రోడ్డు షోలపై ఆంక్షలు విధించడం దుర్మార్గం టీడీపీ అధినేత చంద్రబాబు అంటేనే జగన్ భయపడుతున్నారని రామానాయుడు అన్నారు. ప్రభుత్వ కుట్ర ఫలితమే కందుకూరు, గుంటూరు ఘటనలన్నారు. ఒకవైపు చంద్రబాబు సభలకు జనాలు పోటెత్తడం మరోవైపు జగన్ సభలకు ఖాళీ కుర్చీలు కనిపించడంతో రాష్ట్రంలో జగన్ పని అయిపోయింది అనే మాట తరచూ వినిపిస్తోందన్నారు. అందుకే ఇలాంటి ఆంక్షలు విధిస్తున్నారన్నారు. జగన్ నేడు రాజమండ్రిలో మున్సిపల్ స్టేడియం నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకూ ఎలా రోడ్ షో నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. జీవోలు, 30 యాక్ట్‌లు ప్రతిపక్షానికే వర్తిస్తాయా అని అన్నారు.



### సభలు, ర్యాలీలు రాజ్యాంగం కల్పించిన హక్కు: సోమిరెడ్డి

నిరసనలు, సభలు, ర్యాలీలు చేసే హక్కు ఈ దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కు అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సభలు, రోడ్డు షోలపై వైసీపీ ప్రభుత్వం ఆంక్షలు విధించడాన్ని ఆయన తప్పుబట్టారు. రోడ్లపై సభలు, సమావేశాలు పెట్టరాదన్న ప్రభుత్వ నిర్ణయం హేయం. స్వాతంత్ర్యానికి ముందు ఉంటే ఉంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదు. రోడ్ల మీద కాక హాలుల్లో, గుంటల్లో, చెరువుల్లో నిరసనలు తెలపాలా అని ప్రశ్నించారు. గుజరాత్ ఎన్నికల్లో వేలాది మంది మధ్య పెట్టుబడిలేని ప్రధాని పెద్ద ఒలిపిక ప్రధాని ఉంటే గొప్పవాడా జగన్మోహన్ రెడ్డి? అన్నారు. ముఖ్యమంత్రికి ప్రజల్లో తిరిగే ధైర్యం లేదన్నారు.



### జీవో ఆర్.టీ-1తో జగన్ ప్రజాస్వామ్య హంతకుడు: గోరంట్ల

నూతన సంవత్సర కానుకగా వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యహక్కుల్ని హరిస్తూ చీకటి జీవో (జీవో ఆర్.టీ.-01) తెచ్చిందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. తప్పులు చేసి బోటుప్రమాదంలో, అన్నమయ్యప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోయి, ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటనలో, తిరుపతి రుయా ఆసుపత్రిలో మరణాలు సంభవించినప్పుడు జగన్‌కు బ్రిటీష్ చట్టాలు గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. కందుకూరు, గుంటూరు దుర్ఘటనల్ని రాజకీయంగా వాడుకోవడం మానేసి, రెండు ఘటనలపై ప్రభుత్వం తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలన్నారు. రోడ్లపై సభలు పెట్టకూడదన్న సీఎం రాజమండ్రిలో ఎలా పెట్టారని ప్రశ్నించారు.



### సజ్జల డైరెక్షన్‌లోనే పోలీసు శాఖ: చినరాజప్ప

సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్షన్‌లోనే పోలీసు శాఖ పనిచేస్తుందని మాజీ హోంమంత్రి, ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సభలలో జరిగిన ఘటనలు ప్రభుత్వమే చేయించిందనే అనుమానం కలుగుతుందన్నారు. టీడీపీ సభలకు పోలీసులు సహకరించట్లేదని మండిపడ్డారు. ప్లాన్ ప్రకారమే టీడీపీ సభలలో ప్రభుత్వం ప్రమాదాలు చేయిస్తోందని ఆరోపించారు. జగన్ బిడ్డ వరాలన్నదాలు చేయిస్తున్నారు. సీఎం సభలకు రాకపోతే పెన్షన్లు ఇవ్వమని వాలంటీర్లు బెదిరిస్తున్నారన్నారు. రోడ్లపై సభలు, రోడ్‌షోలు చేయకూడదన్న ప్రభుత్వం రాజమండ్రిలో జగన్ ఎలా చేశారని ప్రశ్నించారు.

## ఇదేం ఖర్మ



LISTEN

సింగనమలలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది.




LISTEN

ఆత్రేయపురం మండలం జరిగిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు తదితరులు పాల్గొన్నారు.

# గజరాజులతో గండం!

## వణికిపోతున్న రైతన్నలు

### ఆవేదన



మన్యం జిల్లాలోని కురుపాం, పాలకొండ నియోజకవర్గ ప్రజల్లో గజరాజుల గుబులు పట్టుకుంది. ఏడేళ్లుగా కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. చేతికందివచ్చిన పంటలను ధ్వంసంచేస్తూ, జీవనాధారమైన పశువులను చంపుతుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. చర్యలకు వెనుకాడుతూ అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారని మండిపడుతున్నారు. శాశ్వతపరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకున్న నాథుడేలేడని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఏనుగుల బెడద నివారించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడుతున్నారు. తక్షణమే పరిష్కారం చెప్పాలని తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకొంటున్నారు. ప్రకృతివల్ల కొంతమేర పంట నష్టపోతే ఏనుగుల వల్ల మిగిలినదాన్ని చవి చూడాల్సి వస్తోందని రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. ఏనుగుల దాడిలో సుమారు ఎనిమిది మంది మృతి చెందినట్టు చెప్పారు. సుమారు 3 కోట్లకు పైగా ఆస్తులకు, పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు.



చైతన్యరథం

https://www.telugudesam.org/

యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా వేయగలిగే ఒక గొప్పవర్మ. వయసు పెరిగినా చలాకీగా, అందంగా, మరింత శరీర దృఢత్వంతో ఉండటానికి యోగా చేయడం ఎంతో మంచిది.



# నాడు ఛీత్కారం, నేడు సెల్యూట్

నాడు అందరిచేత చులకనగా చూడబడింది. నేడు అదే జనాంతో సెల్యూట్ కొట్టించుకుంటోంది. ఆకుంఠితదీక్ష, కఠోర శ్రమే నేడు ఆమె ఈ స్థాయిలో ఉండటానికి కారణమంటోంది కేరళకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ అని శివ. ఆమె విజయ ప్రస్థానం తెలిస్తే జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా పోరాడి గెలవచ్చనే మనోస్థైర్యం కలుగకమానదు. కేరళకు చెందిన అని శివకు చిన్న వయస్సులోనే వివాహం జరిగింది. 18 సంవత్సరాల వయస్సులోనే ఓ చంటి బిడ్డకు తల్లి అయ్యింది. అయితే కూతురు 6 నెలల వయసు ఉండగా కట్టుకున్న భర్త ఆమెను కాదని వదిలేయడంతో ఆమె రోడ్డున పడింది. దాంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయింది అని శివ. కానీ అంతటి కష్టంలోనూ ఆమె వెనకడుగు వేయలేదు. జీవితమనే పోరాటంలో ముందుకు సాగాలని నిర్ణయించుకుంది. ఆ క్రమంలో తన చంటిబిడ్డను వెంట వేసుకుని ఐస్‌క్రీమ్, నిమ్మరసం వంటివి అమ్ముకుంటూ తన కూతురిని పోషించుకుంటూ వచ్చింది. 2014వ సంవత్సరం నుంచి ఎస్ఐ ఉద్యోగానికి ప్రిపేర్ అయింది. అటు కూతురు ఆలనాపాలనా చూస్తూ, ఇటు ఉద్యోగానికి సన్నద్ధమవుతూ వచ్చింది. ఆత్మవిశ్వాసంతో ఎట్టకేలకు అని శివ తన లక్ష్యాన్ని ముద్దాడింది. కేరళలోని వర్కాలా పీఎస్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరి అందరిచే ప్రశంసలు అందుకుంటోంది.

**వాస్తవాలు**

'నేను అనేక అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కొన్నాను. ఎంతో కష్టపడి అనుకున్నది సాధించాను. మహిళలు సమస్యలను ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. అప్పుడే ఇతర మహిళలు సైతం మన జీవితాలను ఆదర్శంగా తీసుకోని ముందుకెళ్లగలరు. జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చినా కృంగిపోకూడదు'

- అని శివ, సబ్ ఇన్‌స్పెక్టర్





**హెల్త్ టిప్స్**

## ప్రీ మెచ్యూర్ డెలివరీకి కారణాలివే

మన దేశవ్యాప్తంగా, మన ఇళ్లల్లోనో ఎక్కడ చిన్న ప్రసవం అయ్యిందంటే ఎక్కువగా ప్రీ మెచ్యూర్ డెలివరీలే అవుతున్నాయి. అంటోతము ఎదుర్కొనే గర్భిణుల్లో నెలలు నిండకుండానే ప్రసవాలు జరిగే ప్రమాదముందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకుల అధ్యయనంలో తేలింది. డెలివరీకి గర్భిణీ మానసిక స్థితి ఎక్కువగా ప్రభావితం చేస్తుందని వారు స్పష్టం చేశారు. ప్రతి నలుగురిలో ఒకరు ఆందోళనను ఎదుర్కొం టారు. ప్రసవ సమయంలో తీవ్ర ప్రభావం చూపించవచ్చు. అమెరికాలోని దక్షిణ, దాని పెంజిసిన ప్రాంతాల్లో మొత్తం 196 మంది గర్భిణులపై అధ్యయనాన్ని నిర్వహించాం. వీరిలో కొందరు, మూడో త్రైమాసికాల్లో ఆందోళన స్థాయిలను పరిశీలించాం' అని పరిశోధకులు స్పష్టం చేశారు.

## పోషకాలతో నిండిన సోయాబాల్ రిసిపీ

మానవ శరీరానికి అవసరమయ్యే పోషకాలతో నిండిఉన్న ఆరోగ్యకరమైన రెసిపీ సోయాబాల్. దీనిని మీల్‌మేకర్‌తోపాటు ఆకుకూరలు, కూరగాయలు, సుగంధద్రవ్యాలతో కలిపి చేస్తారు కాబట్టి ఇలాంటి పదార్థాల్లో ఉన్న పోషక విలువలు శరీరాన్ని ఆరోగ్యంగా వుంచడంలో ప్రముఖపాత్రను పోషిస్తాయి. కాబట్టి ఈ రకమైన రెసిపీని ప్రతిరోజూ సేవించడం ఎంతో శ్రేయస్కరం. మరి ఇన్ని పోషకాలతో నిండిన ఈ ఆహారాన్ని ఎలా చేస్తారో చూద్దాం.

కావాల్సిన పదార్థాలు

ఒక కప్పు మీల్‌మేకర్ (ఉడికించుకోవాలి)
1 టీ స్పూన్ కార్న్‌ఫ్లోర్
1 టీ స్పూన్ అల్లం వెల్లుల్లి ముద్ద
1 టీ స్పూన్ గరం మసాలా
2 టీ స్పూన్స్ సోయాసాస్
2-3 పచ్చిమిర్చి, తరిగిన్న అల్లంవెల్లుల్లి ముక్కలు, సరిపడా నూనె, తరిగిన్న పుదీనా, తరిగిన్న జీడిపప్పు, తరిగిన్న కొత్తిమీర
5-6 టమోటా ముక్కలు (రౌండ్‌గా తరగాలి)

**వంటకం**

స్టవ్ మీద ఒక బాణలి పెట్టి కొద్దిగా నూనె పోసి వేడి చేయాలి. నూనె కాగిన తర్వాత దీన్లిని పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి ముక్కలు వేసి బాగా వేయించి. పుదీనా, మీల్‌మేకర్ వేసి కొద్దిసేపు ఉడికించాలి. 2 నిమిషాల తర్వాత సోయాసాస్, ఒక టీ స్పూన్ రీఫిన ఉజసేసి మొత్తం మిశ్రమాన్ని బాగా కలియ బెట్టాలి. తర్వాత దీనిలోకి మాన్యకోని వేయించిన జీడిపప్పు, కొత్తిమీర, తరిగిన టమోటా ముక్కలతో అందంగా సర్దుకోవాలి. అంతే సోయా బాల్స్ రెడీ.



**హెల్త్ టిప్స్**

## ప్రసవం తర్వాత తీసుకోవాల్సిన ఆరోగ్య చిట్కాలు

- ప్రసవం తరువాత ఆహారంలో ధనియాలు తీసుకుంటే గర్భాశయానికి చాలా మంచిది.
- గర్భిణులు గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి.
- పాలిచ్చే తల్లులకు పాలకూర చాలా మంచిది.
- పుదీనా ఆకులను నమలడం వల్ల పొట్టకు నొప్పి తగ్గుతుంది.
- అల్లం ముక్క చప్పరించడం లేదా అల్లం టీ తాగడం వల్ల పొట్టకు నొప్పి తగ్గుతుంది.
- గ్రీన్ టీ తాగడం వల్ల ఆడవారికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది.
- 3 రోజులకోసారి నువ్వుల నూనెతో శరీరానికి మర్దన చేయాలి. సెనగ పిండిలో పసుపు, వేపపొడి, గంధం పొడి కలుపుకోని నలుగుపెట్టుకొని స్నానం చేస్తే శరీరం ఆకర్షణీయంగా తయారవుతుంది. రెండు పూటలా స్నానం చేయాలి. నాటురల్ నాప్కిన్స్ వాడటం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

తమది ప్రజా రాజకీయాలు, కాంగ్రెస్‌ది పవర్ రాజకీయాలు. జేడీఎస్‌ది కుటుంబ రాజకీయాలు. తమది దేశ భక్తుల పార్టీ ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందిస్తాం.

-బసవరాజ్ బొమ్మై, కర్ణాటక సీఎం





# 'సుల్తాన్‌పురి' సూత్రధారులు ఎవరు? దర్యాప్తు కమిటీ ఏర్పాటు

ఢిల్లీలోని సుల్తాన్‌పురిలో 20 ఏళ్ల యువతి స్కూటీని బూడిద రంగు మారుతి సుజుకీ బాలెనోను ఢీకొట్టిన తర్వాత సుమారు 13 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన ఘటనలో భయంకర మైన విషయాలు తెరపైకి వస్తూనే ఉన్నాయి. కారులో ఐదుగురు మద్యం మత్తులో ఉన్నారని తేలింది. సోమవారం పోలీసుల విచారణలో ఆ మహిళ స్కూటీపై స్నేహితురాలితో కలిసి వెళ్లినట్లు తేలింది. ఢిల్లీ పోలీసులు కంఝవాలా ఘటన సాక్షి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. డిసెంబరు 31 రాత్రి 20 ఏళ్ల మహిళను కారు ఢీకొట్టి, ఔటర్ ఢిల్లీలో మైళ్ల దూరం కిందకు ఈడ్చుకెళ్లినప్పుడు ఏమి జరిగిందో చెప్పగల వ్యక్తి ముందుకు వచ్చారని ఒక సీనియర్ పోలీసు అధికారి విలేకరులకు చెప్పారు. ఆ సమయంలో ఆమె బాధితురాలితో ఉందని చెప్పారు. 164 సీఆర్‌పీసీ కింద ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేస్తున్నట్లు స్పెషల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) సాగర్ ప్రీత్ హుడా తెలిపారు. కారులో ఉన్న మహిళ, ఆమె స్నేహితుడు, పురుషులు అందరూ తాగి ఉన్నారని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఐదుగురు మద్యం మత్తులో ఉన్నారని, మారుతి సుజుకీ బాలెనో కారులో ఈడ్చుకెళ్లిన 20 ఏళ్ల యువతి కూడా మద్యం మత్తులో ఉన్నట్లు ఢిల్లీ పోలీసు వర్గాలు మంగళవారం వెల్లడించాయి. డిసెంబర్ 31, జనవరి 1 మధ్య రాత్రి జరిగిన సంఘటనను చూసిన ప్రత్యక్ష సాక్షి వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు వివరాలను వెల్లడించారు. స్పెషల్ కమిషనర్ షాలినీ సింగ్ నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

## తమిళరాణి వేలు నాచ్చియార్‌కు మోదీ నివాళి

18వ శతాబ్దంలో వలస సామ్రాజ్యంతో యుద్ధం చేసిన తమిళ రాణి వేలు నాచ్చియార్‌ల జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం నివాళులర్పించారు. స్ఫూర్తిదాయకమైన సావిత్రీబాయి ఫూలే జయంతి సందర్భంగా ఆమెకు నివాళులర్పిస్తూ, నారీ శక్తికి ఆమె అందుకున్న స్ఫూర్తి వ్యక్తిత్వం స్పందన మోదీ తెలిపారు.



దారుణం

## కారును ఢీకొన్న లారీ: అయిదుగురు మృతి

తమిళనాడులోని వేప్పూర్ సమీపంలో చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కారు, లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు పిల్లలు సహా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మరణించారని కడలూరు జిల్లా పోలీసులు మంగళవారం తెలిపారు. అయ్యనార్ పాళయం వద్ద ట్రాఫిక్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుందన్నారు.



అప్రమత్తం

## హైడ్రాలిక్ సమస్యతో ఇండిగో వెనక్కి

పుకెట్‌కు వెళుతున్న ఇండిగో విమానం హైడ్రాలిక్ సిస్టమ్ సమస్యతో మంగళవారం ఉదయం ఢిల్లీ విమానాశ్రయానికి తిరిగి వచ్చిందని అధికారులు తెలిపారు. ఉదయం 6.25 గంటలకు థాయిలాండ్‌లోని పుకెట్‌కు బయలుదేరిన ఏ 320 నియో విమానం హైడ్రాలిక్ వైఫల్యం కారణంగా ఉదయం 7.20 గంటలకు తిరిగి వచ్చిందని తెలిపారు.

దారుణం

## వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై మళ్లీ రాళ్ల దాడి: కేసు నమోదు



దేశంలోని వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై మళ్లీ రాళ్ల దాడి జరిగింది. వందేభారత్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిసెంబర్ 30వతేదీన ప్రారంభించారు. అనంతరం నాలుగురోజులకే పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని మాల్దా వద్ద కొందరు ఆగంతకులు రాళ్లు విసిరారు. మాల్దా వద్ద ఉన్న కుమార్ గంజ్ స్టేషన్ వద్ద వందేభారత్ రైలుపై కొందరు వ్యక్తులు రాళ్లు విసిరారు. హౌరా- న్యూజల్పాయిగురి మధ్య నడిచే ఈ రైలుపై రాళ్లు విసరడంతో కొన్ని కిటికీలు ధ్వంసమయ్యాయి. రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రాళ్ల దాడితో రైలులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనలు చెందారు.ఈ రాళ్ల దాడిలో ప్రయాణికులెవరూ గాయపడలేదని రైల్వే పోలీసులు చెప్పారు.

## పాకిస్తాన్ చొరబాటుదారులు కాల్చివేత

పంజాబ్‌లోని భారత్-పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి మంగళవారం ఉదయం జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు సాయుధ పాకిస్తాన్ చొరబాటు దారులను సరిహద్దు భద్రతా దళం కాల్చిచంపినట్లు అధికారులు తెలిపారు. గురుదాస్‌పూర్ సెక్టార్‌లో ఉదయం 8 గంటలకు మొదటి చొరబాటు యత్నాన్ని కనుగొన్నారు. ఆ తర్వాత సైనికులు అక్కడ ఒక ఆయుధంతో పాటు మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. చొరబాటు దారుడు పాకిస్తాన్ నుంచి కంచె వైపు వస్తున్నట్లు గమనించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రపంచం



“సరిహద్దుల్లో బలగాలను భారీ ఎత్తున మోహరించకూడదని మాకు ఒప్పందాలు ఉన్నాయి. చైనా వాటిని పట్టించుకోలేదు. అందుకే ఇప్పుడు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వాస్తవాధీన రేఖను మార్చకూడదనే ఒప్పందం ఉంది. - జైశంకర్, విదేశాంగ మంత్రి




LISTEN

సెప్టెంబరు నుంచి టెహ్రాన్ వీధుల్లో నైతిక పోలీసుల తెలుపు, ఆకుపచ్చ వ్యాన్‌లు తిరగడం సాధారణ దృశ్యంగా మారాయి.

# తగ్గేదే లే, అంటున్న ఇరాన్

## కార్లలోనూ తప్పని 'ప్రచ్ఛన్నం'

ఇరాన్‌లో హిజాబ్ ధారణపై ప్రజలు ఎంతగా నిరసనలు తెలుపుతున్నా నిర్ణయాన్ని పునఃసమీక్షించేందుకు ఇరాన్ ప్రభుత్వం ససేమిరా అంటోంది. మహిళా స్వేచ్ఛ విషయంలో తగ్గేదే లేదన్నట్టు వ్యవహరిస్తోంది. హిజాబ్ ధారణను వ్యతిరేకంగా నిరసించిన మహ్సా అమిని మరణం తరువాత అలాంటి కొనసాగుతుండగా, కార్లలో కూడా మహిళలు తప్పనిసరిగా ప్రచ్ఛన్నవస్త్రాలు ధరించాలని ఇరాన్ పోలీసులు హెచ్చరికలను పునఃప్రారంభించారు. సెప్టెంబరు 16న ఇరాన్-కుర్దిష్ అమిని (22) మరణించినప్పటి నుంచి ఇస్లామిక్ రిపబ్లిక్ మహిళల కోసం కఠినమైన దుస్తుల నియమావళిని ఉల్లంఘించినందుకు టెహ్రాన్‌లో అమిని అరెస్ట్ చేసిన తర్వాత నిరసనలు ఇరాన్‌ను చుట్టుముట్టాయి. టెహ్రాన్ సాధారణంగా నిరసనలను 'అల్లర్లు' అని పిలుస్తుంది. నాజెర్-1 ప్రోగ్రాం కొత్త దశ (పర్షియన్ భాషలో నిఘా పోలీసుల వ్యవహారశైలి వల్ల దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు అభిప్రాయపడ్డారని ఫార్స్ వార్తా సంస్థ తెలిపింది. 2020లో ప్రారంభించిన నాజెర్ ప్రోగ్రామ్ కార్లలో హిజాబ్ తొలగింపుకు సంబంధించినది. ఇది 2020లో ప్రారంభించినప్పుడు, కారు యజమానులకు వారి వాహనంలో దుస్తుల కోడ్ ఉల్లంఘన గురించి హెచ్చరిక పునరావృతమైతే 'చట్టపరమైన' చర్య గురించి హెచ్చరిక ఎస్ఎంఎస్ సందేశాలు పంపుతున్నారు. అయితే సోషల్ మీడియా ప్లాట్‌ఫారాల్లో పోస్ట్‌చేసిన సందేశాల ప్రకారం పోలీసులు చట్టపరమైన చర్యల విధింపును విరమించుకున్నారు. మీ వాహనంలో హిజాబ్ తొలగింపు గమనించబడింది... సమాజంలోని నిబంధనలను గౌరవించడం, ఈ చర్య పునరావృతం కాకుండా చూసుకోవడం అవసరమని పోలీసులు సందేశాల ద్వారా చెబుతున్నారు.

## ద. కొరియాతో అణు విన్యాసాలు లేవు: అమెరికా

దక్షిణ కొరియాతో సంయుక్త అణు విన్యాసాలపై యునైటెడ్ స్టేట్స్ అమెరికా చర్చించడం లేదని, ఉత్తర కొరియాతో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పష్టంచేశారు. దక్షిణ కొరియాతో అణు విన్యాసాలపై చర్చిస్తున్నారా అని వైట్‌హౌస్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నకు లేదని చెప్పారు.



### మెక్సికో తొలి మహిళా న్యాయమూర్తి పేర

మెక్సికో సుప్రీంకోర్టు తొలి మహిళా అధ్యక్షురాలిగా జస్టిస్ నార్మా లూసియా పినా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె నియామకం 6-5 మెజారిటీ ఓట్ల తర్వాత. అత్యున్నత పదవికి మరొక మహిళకు మద్దతు ఇచ్చిన అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. దేశ అత్యున్నత న్యాయస్థానం స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటామని ఆమె ప్రతిజ్ఞ చేశారు. ఆమె మొత్తం న్యాయ శాఖకు కూడా నాయకత్వం వహిస్తారు.

### బసిలికాలో బెనెడిక్ట్ పార్థివ శరీరం

దివంగత పోప్ ఎమెరిటస్ బెనెడిక్ట్ భౌతిక దేహాన్ని వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ బసిలికా లోపల ఉంచారు. దశాబ్దం క్రితం పదవి విరమణ చేయడం ద్వారా ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన పోప్‌కు నివాళులు అర్పించేందుకు వేలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశాలున్న నేపథ్యంలో పోప్ ఎమెరిటస్ బెనెడిక్ట్ పార్థివ దేహాన్ని బసిలికాలో ఉంచారు. ఆయన తలను ఎత్తి క్రిమ్సన్ దిండుపై ఉంచి.



“ఆర్థిక, సైనిక మద్దతుపై చర్చించడానికి ఉక్రెయిన్- యూరోపియన్ యూనియన్ ఫిబ్రవరి 3న కీవ్‌లో ఒక శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌తో జెలెన్స్కీ ఫోన్ సంభాషణ జరిపారు.

## టీడీపీకి గల్ఫ్‌లోని ప్రవాసాంధ్రుల విరాళం

ఖతార్, కువైట్, పలు దేశాలకు చెందిన ప్రవాసాంధ్రులు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడును కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ ఫండ్ కోసం రూ.10లక్షలు, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం రూ.5.5 లక్షల విరాళంగా అందజేశారు. వీరిని చంద్రబాబు అభినందించారు. టీడీపీ పిలుపు మేరకు జరుగుతున్న 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో గల్ఫ్‌లోని ప్రవాసాంధ్రులు పాల్గొంటున్నామని వివరించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

'వీరసింహారెడ్డి' కథ వినగానే నన్ను బాగా ఆకట్టుకుంది. ఈ స్టోరీలోని ఎమోషన్ అందరినీ కట్టిపడేస్తుంది. అన్ని వర్గాల వారిని మెప్పించే కంటెంట్ ఇది. 'వీరసింహారెడ్డి'లో పక్కా మాస్ డైలాగ్స్ ఉంటాయి.

- సాయిమాధవ్ బుర్రా, డైలాగ్ రైటర్






2

అంజలి కీలక పాత్రలో నటించిన 'ఝాన్సీ' సీజన్ 2 త్వరలో డిస్నీ హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది.



## 'ఆదిపురుష్'లో నటించడం అదృష్టంగా భావిస్తున్నా : కృతిసనన్

ప్రభాస్ టైటిల్ రోల్‌లో ఓం రౌత్ దర్శకత్వంలో 'ఆదిపురుష్' చిత్రంలో జానకి పాత్రను పోషిస్తుంది బాలీవుడ్ నాయిక కృతిసనన్. భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఈ సినిమాలో జానకి పాత్రను పోషించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆనందం వ్యక్తం చేసింది కృతిసనన్. హృదయం నిండా భక్తిభావం, ప్రేమను నింపుకొని జానకి పాత్రలో పరిపూర్ణత కనబరిచే ప్రయత్నం చేశానని తెలిపింది. ఆమె మాట్లాడుతూ 'ఈ కథ గురించి విన్నప్పుడు జానకి పవిత్ర హృదయం, శ్రీరాముడి పట్ల ఆమె ఆరాధనా భావం నన్ను ఎంతగానో కదిలించాయి. జానకి వంటి అద్భుతమైన మహిళా పాత్రను పోషించే విషయంలో చాలా పరిమితులుంటాయి. ఎక్కడా హద్దులు దాటకుండా గొప్ప బాధ్యతతో నా పాత్రకు న్యాయం చేశాను అని చెప్పింది.



## 'హొంబలే ఫిల్మ్స్' భారీ ప్లాన్.. రూ.3వేల కోట్లతో సినిమాలు

'కేజీఎఫ్', 'కాంతార'తో దేశవ్యాప్తంగా క్రేజ్ క్రియేట్ చేసి, బాక్సాఫీస్ సునామీ సృష్టించిన నిర్మాణ సంస్థ 'హొంబలే ఫిల్మ్స్'. యశ్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన 'కేజీఎఫ్2' ఏకంగా రూ.1000 కోట్లకుపైనే వసూళ్లు రాబట్టింది. కేవలం రూ.16కోట్లతో 'కాంతార' తీస్తే, రూ.400కోట్లు వసూలు చేసింది. ఈ క్రమంలో కొత్త సంవత్సరంలో తమ సంస్థ నుంచి తీయబోయే సినిమాల కోసం భారీ ఖర్చు పెట్టనుంది. ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా రూ.3వేల కోట్లు. రాబోయే ఐదేళ్లలో 'హొంబలే ఫిల్మ్స్' బ్యానర్‌పై తెరకెక్కనున్న చిత్రాల కోసం రూ.3వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు నిర్మాతల్లో ఒకరైన విజయ్ కిరంగదూర్ ట్వీట్ చేశారు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య 2వ టీ20 మ్యాచ్ జనవరి 5న జరగనుంది.



## తొలి ఓవర్‌లోనే హ్యాట్రిక్.. రంజీ ట్రోఫీలో కొత్త రికార్డు నమోదు

రంజీ ట్రోఫీలో కొత్త రికార్డు నమోదైంది. సౌరాష్ట్ర తరఫున ఆడుతున్న పేసర్ జయదేవ్ ఉనద్కత్ ఈ రికార్డును సొంతం చేసుకున్నాడు. తొలి ఓవర్‌లో హ్యాట్రిక్ సాధించిన పేసర్‌గా రికార్డులకెక్కాడు. రాజ్‌కోట్‌లోని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో సౌరాష్ట్ర వర్సెస్ ఢిల్లీ మ్యాచ్‌లో ఉనద్కత్ ఈ ఫీట్ సాధించాడు. రంజీ ట్రోఫీ చరిత్రలోనే తొలి ఓవర్‌లోనే హ్యాట్రిక్ సాధించిన తొలి బౌలర్‌గా ఉనద్కత్ నిలిచాడు. తర్వాత మరో మూడు వికెట్లు కూడా తీశాడు.

**నేటి మ్యాచ్‌లు**

ఆస్ట్రేలియా x సౌతాఫ్రికా
(3వ టెస్ట్, ఉ.5.00 నుంచి)

# ద్రవిడ్ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్? భారత్ తదుపరి కోచ్‌గా వీవీఎస్



ప్రపంచకప్ ట్రోఫీని ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో ఉన్న బీసీసీఐ అందుకు తగ్గట్టు అడుగులు వేస్తున్నది. స్వదేశం వేదికగా ఈ ఏడాది ఆఖర్లో జరుగనున్న వన్డే ప్రపంచకప్‌తో పాటు వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రచిస్తున్నది. ఇప్పటికే కొన్ని సిరీస్‌లకు టీమ్‌ఇండియా తాత్కాలిక కోచ్‌గా వ్యవహరించిన హైదరాబాదీ దిగ్గజ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ భవిష్యత్తులో పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈనెల 1న జరిగిన రివ్యూ మీటింగ్‌లో దీనికి అడుగులు పడ్డాయి. ప్రస్తుత టీమ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీకాలం వచ్చే ప్రపంచకప్‌తో ముగుస్తున్నది. ద్రవిడ్ తర్వాత హైదరాబాదీ వీవీఎస్ లక్ష్మణ్‌కు బాధ్యతలు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ద్రవిడ్ గైర్హాజరీలో వీవీఎస్ జట్టు విజయాల్లో కీలక భూమిక పోషించారు. వీవీఎస్ లక్ష్మణ్ ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. రాహుల్ ద్రావిడ్ అందుబాటులో లేని సమయంలో భారత జట్టుకు ఇన్‌చార్జ్ కోచ్‌గా పలు మ్యాచ్‌లకు జట్టును సన్నద్ధం చేసిన అనుభవం ఉంది. తొలిసారి ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఇన్‌చార్జ్ కోచ్‌గా పనిచేశారు. జింబాబ్వేలో ఆ జట్టుతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు పూర్తిస్థాయి కోచ్‌గా వ్యవహరించారు. అలాగే, టీ20 ప్రపంచకప్ తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లోనూ లక్ష్మణ్ పనిచేశారు.

జగన్ పిచ్చి పరాకాష్టకు చేరింది. టీడీపీ సభల్లో జరిగిన ఘటనలు చూస్తుంటే ప్రభుత్వం చేయిస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ డైరెక్షన్‌లోనే పోలీసులు పనిచేస్తున్నారు.

- కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు



40 వసంతాల తెలుగుదేశం

# జే ట్యాక్స్ భారంతో తల్లడిలుతున్న ప్రజలు: బోండా

గత నాలుగేళ్లగా వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమ మహేశ్వరరావు పేర్కొన్నారు. ఒకవైపు నిత్యావసర ధరలు పెరుగుదల మరోవైపు జే ట్యాక్స్ భారంతో ప్రజలు తండ్లాడిపోతున్నారన్నారు. ఇదేం ఖర్మ మన మహిళలకు అంటూ విజయవాడ 62వ డివిజన్‌లో మంగళవారం జరిగిన మాటా మంతి కార్యక్రమంలో బోండా ఉమా మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ. 500గా ఉన్న కరెంటు బిల్లులు ప్రస్తుతం రూ.1500కు చేరుకుందని, కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ఆయన ప్రశ్నించారు. పసి పిల్లలు తాగే పాల మీద సైతం లీటరుకు రూ.10ల పెంపు, గ్యాస్ రూ.1,130 రూపాయలు చేసి ప్రతి మహిళ మీద భారాన్ని మోపారని ఆయన విమర్శించారు.





## అణచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రతరం: లోకేష్

మా నాయకుడు చంద్రబాబు ఇంటి నుంచి బయటకు రాకూడదని ఆయన ఇంటిపైనే దాడి చేశావని కానీ ఆయనను ఆపలేకపోయావని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖ్యమంత్రి జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీ కార్యకర్తన్ని దూరం చేయాలని కేంద్ర కార్యాలయాన్ని ధ్వంసం చేయించావు. కానీ టీడీపీ కుటుంబసభ్యుల వెన్నెముకని అణచివేయలేకపోయావు. అక్రమ అరెస్టులతో టీడీపీని భయపెట్టాలని చూశావు. కానీ టీడీపీ తెగువ చూసి చివరికి జీవో 01ను జారీచేశావన్నారు. నీ వైసీపీపై తీవ్రమైన ప్రజావ్యతిరేకత, మా పార్టీకి వెల్లువెత్తుతున్న ప్రజాదరణని చూసి ఓర్వలేకపోయావు. టీడీపీ సభలకి వెళ్తే పథకాలు రద్దు చేస్తామని బెదిరిస్తే మా వాలంటీర్లు మనుషులను కూడా వెరవడంలేదు. నీ రాక్షసపాలనకి చరమగీతం పాడేందుకు రాయలసీమ సమరశంఖం పూరించింది, ఉత్తరాంధ్ర ఉప్పెనలా వైసీపీని ముంచెత్తనుంది. కోస్తా నీ పార్టీకి కొరివి పెట్టనుంది. చంద్రబాబు సభలు అడ్డుకోవాలనే కుతంత్రమే కందుకూరు, గుంటూరు ఘటనలని మీరు తెచ్చిన చీకటి జీవోయే చెబుతోంది. అణచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రం అవుతుందనే చారిత్రక సత్యం నీలాంటి మూర్ఖుడికి అధికారాంతమునే అర్థం అవుతుందని, జనమనాయిల దమ్ముంటే తట్టుకో అని నారా లోకేష్ ప్రశ్నిస్తూ, జగన్‌ను తూర్పారబట్టారు.

### సంక్షిప్తం

**ప్రతిపక్షాలు**

అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే మళ్లీ చంద్రబాబే రావాలని టీడీపీ నేత పట్టాభి అన్నారు. ప్రతిపక్షాలు ప్రజల్లోకి వెళ్లకూడదనే ఉద్దేశ్యంతోనే జీవో తెచ్చారని ఆరోపించారు.

**పోలీసుల వైఫల్యం**

కందుకూరు, గుంటూరు ఘటనలకు పోలీసుల వైఫల్యమే కారణమని మాజీ ఎమ్మెల్సీ పర్చ ఆరోపించారు. లక్ష మంది ప్రజలు వస్తారని తెలిసి సరిగా విధులు నిర్వహించలేదన్నారు.

**ఆంక్షలు**

చంద్రబాబు కుప్పం పర్యటనపై పోలీసుల ఆంక్షలు మొదలయ్యాయి. కుప్పం టీడీపీ నేతలకు పలమనేరు పోలీసుల నుంచి నోటీసులు అందాయి. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి.

### సరికాదు

చంద్రబాబు సభలకు వస్తున్న స్పందనతో జగన్‌కు భయం పట్టుకుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. చంద్రబాబు సభలను వివిధ పద్ధతుల్లో ఆపే ప్రయత్నాలు చేసినా వీలుకాకపోవడంతో జగన్ ఇటువంటి అప్రజాస్వామిక నిర్ణయం తీసుకోవడం నిర్ధాక్షిణ్యంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. దీనిని ప్రజలు హర్షించరని ఆయన అన్నారు.



LISTEN

తెనాలి నియోజకవర్గం సంగంజాగర్లమూడి గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో సమస్యలను తెలుసుకుంటున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**మోసం**

## జాబ్ క్యాలెండర్ ఏది?: శ్రీరామ్ చినబాబు



అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ మూడున్నరేళ్ల నుంచి యువతను నిత్యం మోసం చేస్తున్నారని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాదైనా జాబ్ క్యాలెండర్ వస్తుందని వేయి కళ్లతో ఎదురు చూసిన యువత ఆశలపై వైసీపీ ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు.

**జీవో వార్**

## బ్రిటీష్ పాలన తలపిస్తున్న వైసీపీ: సప్తగిరి ప్రసాద్

రాష్ట్రంలో సభలు సమావేశాలు నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో, బ్రిటీష్ పాలనను తలపిస్తోందని, సభలు సమావేశాలు నిర్వహించడానికి పోలీస్ యాక్ట్ 1861 అమలు చేయడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సభలకు వస్తున్న ఆదరణ చూసి భయపడిన ప్రభుత్వం ఈ విధమైన జీవోలు ఇస్తున్నదన్నారు.